మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## రూ.2.50లక్షల ఎల్ఓసీ అందజేసిన మంత్రి


బాధితునికి ఎల్ఓసీ అందజేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం పొలికెపాడు ఆముదాల కుంట తాండాకు చెందిన శ్రీను చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.5లక్షల ఎల్ఓసీ ని హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయంలో లబ్దిదారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కొర్పుర్ కుమార్‌కు మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి అంటే ఇంతకు ముందు ఎవ్వరికి తెలియదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సీఎం సహాయనిధి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కొంత ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## కోట మైసమ్మ ఆశీస్సులతో అల్వాల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


అల్వాలలో శ్రీశ్రీ కోట మశమ్మ దేవతను దర్శించుకుంటున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**పెద్దమందడి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కోట మైసమ్మ ఆశీస్సులతో అల్వాల గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అల్వాల గ్రామంలో దాతల సహకారంతో శ్రీశ్రీశ్రీ కోట మశమ్మ గుడి నిర్మాణం పూరినత కావడంతో గత3రోజుల నుండి కోట మశమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామంలో నిర్వహించినట్లు స్థానిక సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. చివరి రోజు మంత్రి నిరంజన్ రెడ్డి కోట మశమ్మ దేవతను దర్శించుకున్నట్లు వారు తెలిపారు. మంత్రి అమ్మ కీ.శేతారకమ్మ పేరు మీద రూ.50వేలు ఇవ్వడం జరిగిందని అన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి నిధుల నుండి రూ.5లక్షలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామం తరుపున మంత్రి నిరంజన్ రెడ్డిని వాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చిన్న వెంకటరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డిలు ఉన్నారు.

## ప్రజావాణి సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి

● వనపర్తి జిల్లా ఎస్పీ రక్షత కె.మూర్తి


ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రక్షిత కె.మూర్తి

**వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి27 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోపి పలు ప్రాంతాల నుండి 09మంది ఫిర్యాదుదారులు వచ్చారు. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సంబందిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. 05, భూఫిరానయదులు, 2 భార్యభర్తల ఫిర్యాదులు, 02 పరస్పర గొడవల ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ తెలిపారు.

## అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసమే సమ్మె

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం అంగన్వాడీ టీచర్ల సమావేశం సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.కవిత పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ మార్చి 1,2,3వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 20 డిమాండ్ ల సాధన కోసం సమ్మె చేయనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 1న వనపర్తి సీడీపీఓ కార్యాలయం ముందు ధర్నా జరుగుతుందని అన్నారు. మార్చి 2,3వ తేదీలలో వంట వార్పు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తామని తెలిపారు. పెద్దఎత్తున జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సెంటర్లు బందు చేసి రావాల్సి ఉంటుందని కోరారు. సమస్యల పరిష్కారం నిమిత్తం పెద్ద ఎత్తున ధర్నా జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్ లను పరిష్కరించే దిశగా ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని అన్నారు. అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2018 అక్టోబర్ నుండి పెంచిన టీచర్ రూ.1500, హెల్పర్ కు రూ.1250 ఏరియర్స్‌తో సమా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఘనపూర్ సెక్టార్ లీడర్లు అరుణ, కవిత,సరోజ, ఇందిర తదితరులు ఉన్నారు.



## శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో రాణించాలి

● నోబుల్ బహుమతి వైపు అడుగులు వేయాలి
● డీఈఓ గోవిందరాజులు


విద్యార్థులకు మెమొంటోలను అందజేస్తున్న డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** విద్యార్థులు తరగతి గదిలో ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకొని, స్వీయ ఆలోచన ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్ నూతన ఆవిష్కరణలకు ఆంకురార్పణ చేయాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్బంగా సోమవారం నాగర్‌కర్నూల్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్బంగా ఏర్పాటు చేసిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమానికి డీఈఓ గోవిందరాజులు ముఖ్య అతిథిగా హాజరై సివి రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేషనల్ సైన్స్ డే 2023 జిల్లా స్థాయి సైన్స్ ప్రతిభ పరీక్ష ఫలితాల ఆధారంగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటో ప్రశంస పత్రాలను అందించారు. ఈ నెల 21న మండల స్థాయిలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 215 మంది విద్యార్థులకు జిల్లా స్థాయిలో సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న సైన్స్ ప్రతిభ పాఠవాలను వెలికి తీస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి,ఫిజికల్ సైన్స్ ఫోరంజిల్లా అధ్యక్షులు నాగరాజు, నల్లమల్ల బయోసైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య, శేఖర్‌గౌడ్, ఫిజికల్ సైన్స్ టీచర్ శైలజ, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించాలి

\- నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్


ధరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమ స్యల పరిష్కారంపై వచ్చిన 52 ఫిర్యాదులను కలెక్టర్ ఉదయ్‌కుమార్ స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. భూ సమస్యలపై ధరణిలో నమోదు చేసుకున్న సమస్యల పరిష్కారంకై వచ్చిన 60 ధరఖా స్తులను జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే దర ఖాస్తుదారుని ముందరే కంప్యుటర్‌లో నేరుగా పరిష్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఆర్ డీపీడీ నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ రక్షిత కెమూర్తి

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన ఇసుకరీచుల నుండి ఇసుకను రవాణా చేయాలని ఆదేశించారు. ఇసుక ట్రాక్టర్లు పరిమిత బిల్లులను పొంది ఇసుకను తరలించాలని సూచించారు. పెబ్బేరు మండలం రామమ్మపేట, కిల్లా ఘణపురం మండలంలోని కమలుద్దీన్‌పూర్, అంతా మయిపల్లి గ్రామంలో ఇసుక రీచ్‌లు ఉన్నాయని తెలిపారు. మన ఊరు మనబడికి ప్రభుత్వ అవసరాలకు మాత్రమే ఇసుకను వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ట్రాక్టర్లకు ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని చెక్పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పనులకు 24గంటల లోపు ఇసుక రవాణా చేస్తా మని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా చోక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నాం. ఇల్లీగల్ ఇసుకను రవాణాను అరికడతామని తెలిపారు. ప్రతి ఇసుక రీచ్‌లో సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిల్టర్ ఇసుక పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వెహికల్‌లను, బైండ్ ఓవర్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, మైనింగ్ శాఖఏడీ విజయ్ రామరాజు ఏఓ రాజేందర్‌గౌడ్, పీఆర్‌ఈఈ మల్లయ్య, ఎంఆర్ఓ లు తదితరులు ఉన్నారు.

# కొత్తకోట సీఐ శ్రీనివాస్‌రెడ్డిపై హెచ్చార్సీలో ఫిర్యాదు

◆ బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసిన మనిగిల్ల గ్రామానికి చెందిన శివ యాదవ్
◆ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆదేశాలతో థర్డ్ డిగ్రీ ప్రయోగించాడని కమిషనర్‌కు వివరించిన బాధితుడు
◆ రౌడీలా ప్రవర్తిస్తూ పోలీసుశాఖ పరువు తీస్తున్న సీఐని సర్వీసు నుండి తొలగించాలి... కమిషనర్‌కు రాచాల విజ్ఞప్తి


మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్న బీసీ పొలిటికల్ జేఏసీ రాచాల యుగంధర్‌గౌడ్

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి ని విధుల నుండి తొలగించి అతన్ని కఠినంగా శిక్షించాలని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం వనపర్తి జిల్లా మనిగిల్ల గ్రామానికి చెందిన శివ యాదవ్ తో హెచ్చార్సీలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామానికి చెందిన శివ యాదవ్ ను తేదీ 22/02/2023రోజున మనిగిల్ల గ్రామం నుండి వనపర్తి టౌన్ పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లి చట్టవిరుద్దంగా ఒక రోజంతా స్టేషన్‌లో పెట్టి సీఐ శ్రీనివాస్‌రెడ్డి బాదితుడు శివ యాదవ్ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించాడని మండిపడ్డారు. గతంలో ఈయనపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ప్రస్తుతం పని చేస్తున్న కొత్తకోట, వనపర్తి లో కూడా అనేక దందాలకు పాల్పడుతున్నా కూడా ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఒక నాయకుడి మెప్పు కోసం ఖాకీ డ్రెస్ వేసుకొని ప్రజలపై రౌడీ యిజం చేలాయిస్తు ప్రజలను తీవ్ర భయందోళనకు గురి చేస్తున్న సీఐ ని సర్వీసు నుండి తొలగించేలా డీజీపీ ఆదేశాలు ఇవ్వాలని కమీషన్ కు విజ్ఞప్తి చేశారు. సీఐ పై పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి 3రోజులైన కేసు నమోదు చేయలేదని అన్నారు. ఈ విషయమై తెలంగాణ డీజీపీ కి, రాష్ట్ర బీసీ కమీషన్ కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. తెలంగాణ హైకోర్టు, జాతీయ మానవ హక్కుల కమీషన్, జాతీయ బీసీ కమీషన్ కు కూడా వెళ్తామని అన్నారు. బాదితుడు శివ యాదవ్ మాట్లాడుతూ వాట్సప్ గ్రూపుల్లో వచ్చిన ఓ పాత వీడియోను ఫార్వర్డ్ చేశానన్న నెపంతో వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి సీఐ శ్రీనివాస్ రెడ్డి నన్ను బాటు కాలితో తన్ని టైర్‌తో విచక్షణా రహితంగా కొట్టడమే కాక రాత్రంతా చిత్రహింసలు పెట్టారని, కొట్టిన విషయం జడ్జి తో చెబితే నన్ను,నా కుటుంబాన్ని ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించాడు అని అన్నారు. అతన్ని సస్పెండ్ చేసి నన్ను, నా కుటుంబాన్ని ఆయన బారి నుండి రక్షించాలని కోరారు. కమీషన్ కలిసి వారిలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు మహేందర్ నాయుడు, గ్రామస్తులు తిరుపతి రెడ్డి, రాజగౌడ్, రాఘవేందర్, నరేశ్ తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న అభివృద్ధి పనులు

\- మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని తిలక్‌నగర్, వాసవీనగర్ కాలనీలతో పాటు 18వ వార్డులో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం డీఈ శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ వార్డుల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు మరియు వర్క్ ఇన్‌స్పెక్టర్లతో మాట్లాడుతూ నాణ్యత లోపం లేకుండా పనులు చేయాలని,ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంచాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ శివకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మనిగిల్ల పాఠశాలను సందర్శించిన ఐఆర్ శంకరన్ స్ఫూర్తి కేంద్ర బృందం



మనిగిల్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అక్షర దీక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐఆర్ శంకరన్ స్ఫూర్తి కేంద్ర సభ్యులు

**పెద్దమందడి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనిగిల్లలో అవుతున్న అక్షర దీక్షను పరిశీలించడానికి సోమవారం ఐఆర్ శంకరన్ స్ఫూర్తి కేంద్ర సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యి విద్యార్థులతో మాట్లాడారు. ఇటువంటి దీక్ష సమాజానికి చాలా అవసరమని శంకరన్ స్ఫూరినత కేంద్రం అధ్యక్షులు ప్రముఖన్యాయవాది శ్రీ శశి భూషణ్ తెలిపారు. తల్లి యొక్క ప్రాధాన్యత, మాతృమూర్తులను గౌరవించాల్సిన అవసరాన్ని శంకరన్ స్ఫూర్తి కేంద్ర సభ్యులు రాజు తెలిపారు. ఒక మంచి పనిని చేయాలని సభ్యులు సూచించారు.ఈ సందర్బంగా అక్షర దీక్షకు సంబందించిన మెమెంటోలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లుగౌడ్, విష్ణువర్ధన్,నాగేశ్వరమ్మ, చంద్రకళ, సురేఖ, విజయ్ కుమార్, శ్రీరామ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు


కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

**పదర,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో అభివృద్ధి జరిగిందని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని చిట్లంకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సింగిల్‌విండో డైరెక్టర్ సుమన్ సోమవారం మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ ఆహ్వానించారు. ఈ సందర్బంగా సింగిల్ విండో సుమన్ మాట్లాడుతూ అమ్రాబాద్ వ్యవసాయ సహకార సంఘం ఎన్నికల్లో డైరెక్టర్‌గా ఎన్నిక కావడం జరిగిందని గెలిచి 3ఏళ్ల కావసునతన్న నాకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ఏ మాత్రం అభివృదినద చేయ లేదనే నిరాశతోనే నేడు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేశానని అన్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల వైఖరిని నిరసిస్తూ పార్టీకి రాజీనామా చేశాను అన్నారు.బీఆర్ఎస్ పార్టీలో కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న ఏ మాత్రం గుర్తింపు లేకుండా ఎన్నో విధాలుగా అవమానం పడ్డానని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తాననిఅన్నారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలక్షన్‌లు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల అధ్యక్షులు రామలింగయ్య యాదవ్, పదర సర్పంచ్ నల్లపోతుల ప్రేమ్ కుమార్, నాయకులు సత్యం, మునిలాల్,లక్ష్మణ్, షరీఫ్, అయోధ్య తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన అర్జీలను పరిశీలన చేసిన వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరణకు గురైన దరఖాస్తుల విషయామై సవివరమైన వివరణతో దరఖాస్తుదారులకు తెలపాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 62 దరఖాస్తులు రాగా అందులో రెవెన్యూ శాఖలవి ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు,తదితరులు ఉన్నారు.

## నూతన సచివాలయం ఆవరణలో 125అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయం

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి27 ప్రభాతవార్త:** డా.బీ.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏప్రిల్ 14న ఆయన జయంతి సందర్భంగా ప్రారంభోత్సవం చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధన సుమన్ మాదిగ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ లకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. హైదరా బాద్ నడిబొడ్డు నగరంలో ఎన్టీఆర్ గార్డెన్ ఆవరణలో నూతన సెక్రెటీ రియల్ ఆవరణ దగ్గరలో ట్యాంక్ బండ్ అనువైన స్థలంలో భారీ ఎత్తున 125 అడు గుల డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహంఏర్పాటు చేయడం తెలంగాణ దళిత ప్రజ లందరు హర్షం వ్యక్తం చేయాలని కోరారు.అంబేద్కర్ విగ్రహం దగ్గర పనుల న్నీ చకా చకా కొనసాగుతున్నాయని చొరవ తీసుకున్న సీఎం కేసీఆర్,ఐటీ శాఖమంత్రి కేటీఆర్,అధికారులకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.



హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేయన్ను 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం

## ప్రీతి మృతికి కారణమైన నిందితుడిని వెంటనే శిక్షించాలి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన మెడికో ప్రీతికి కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రీతి మృతికి కార ణమైన నిందితుడిని ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని, ప్రీతి ఆత్మకు శాంతి చేకూ ర్చాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెష్ పార్టీ నాయకులు విజయ్ కుమా ర్‌రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,గోపాల్, శేఖర్, బాలరాజు, జంగయ్య, షాకేర్, దామో దర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీను, వంశీ, ఖధీర్ పాల్గొన్నారు.

## ఎస్సీలకు ఇసుక డబ్బులలో్ల వాటా ఇప్పించండి



**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎస్సీ సామాజికవర్గం పంట పొలాల మీదుగా ఇసుక రవాణా గత కొన్ని నెలలుగా చేస్తున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 5మంది పంట పొలాల మీదుగా ఇసుక రవాణా చేస్తుంన్నందుకు వాహనాల వద్ద డబ్బులు వసూలు చేశారు. ఆ పొలాల పట్టాదారులుగా ఉన్న 12మంది ఎస్సీ సామాజికవర్గం మ్యాతర్ల్ల వసూలు చేసిన ఇసుక డబ్బుల నుండి వాటా ఇవ్వాలని సదరు వ్యక్తులను పలుమార్లు కోరిన స్పందించడం లేదని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అదే వర్గానికి చెందిన ఎంపీటీసీ, వార్డు సభ్యులకు కనీస సమాచారం అందించకుండా డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఇసుక వాహనాదారులతో వసూలు చేసిన డబ్బులను పంట పొలాలలు గల వాటాదారులకు సమానంగా అందించాలని కోరారు. సోమవారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర సంఘం ప్రతినిధులు చర్చించుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇసుక డబ్బులను అందరికి సమానంగా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, చెన్నయ్య, మల్లేష్, యాదగిరి, రాఘవేందర్, రమేష్, మన్యం, అనిల్, కురుమయ్య, సురేష్, కేశవులు, నాగన్న, ఆంజనేయులు దాసు తదితరులు ఉన్నారు.

## కుక్క కాటుపై విద్యార్థులకు అవగాహన

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ కుక్క కాటు నుంచి ఎలా నివారించుకోవాలో సూచించారు. గొలుసు కట్టు ఉన్న లేదా ఫెన్సింగ్ లోపల ఉన్న కుక్కకు దగ్గరగా నడవకూడదు, ఏదైన కుక్కకు అరుస్తూ మీ దగ్గరగా వస్తే ముందుగా చెట్టులా కదలకుండ నిలబడి మీ చేతులను మీ శరీరానికి ఆనించి నిలబడాలన్నారు. కుక్క కరిచినప్పుడు వెంటనే ధారల పడే నీటి క్రింద సబ్బుతో 10 నిముషాల పట్టు గట్టిగా కడిగి, దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలన్నారు. రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, ఇంజనీ యర్ శివ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాలికల వేధింపులపై అవగాహన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షీ టీం బృందాలు ప్రభుత్వ విద్య సంస్థల్లో ఈవ్ టీజింగ్‌పై రక్షణ కొరకు షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, ఎలాంటి వేధింపులకైన గురవుతున్న బాలికలైన మహిళలైన షీ టీమ్స్‌ను వినియోగించుకోవాలన్నారు. మహిళలు, బాలికలు నిర్భయంగా ముందుకొచ్చి వేధింపుల నుంచి బయటపడాలన్నారు. అనంతరం ఎఎస్ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులు పాఠశాల్లో జాగ్రత్తగా ఉన్నప్పటికి ఎక్కడైన పురుషుల ద్వారా వేధింపులకు గురి అయితే వెంటనే షీ టీం నెంబరు 8712657676 లేదా 100 నెంబకు ఫోన్ చేసి మీ సమస్యలను అధిగమించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం షీ టీం మెంబర్ వెంకటయ్య, చైల్డ్ లైన్ సభ్యురాలు శ్రీజలు తదితరులు ఉన్నారు.

## పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ అవసరం

**- సింబియోసిస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సునీల్ బెల్లాడి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ తప్పనిసరి అని సింబియోసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సునీల్ బెల్లాడి తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో సోమవారం బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసాన్ని డాక్టర్ అర్జున్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనికేషన్ ఆవశ్యకత,వ్యాపార కమ్యూనికేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం సునీల్ బెల్లాడి మాట్లాడుతూ కమ్యూనికేషన్ అనేది సృజనాత్మక బదిలీ, సమాచారా వ్యాప్తి,పరస్పర చర్య, రాత పూర్వక మాధ్యమం అని వ్యక్తం చేశారు. కమ్యూనికేషన్ అనేది అంతర్గత పని కావొచ్చు,ఇదీ పరిస్థితికి ప్రతిస్పందనగా ఎలా భావిస్తున్నామో తెలియజేస్తుందన్నారు. కార్యక్రమానికి ఎంబీఏ విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించినట్లు తెలిపారు. ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ సోమలింగం,జావిద్ ఖాన్,నాగసుధ పాల్గొన్నారు.



# 69 వసంతంలోకి... కోయిల్‌సాగర్

- ఇప్పటికి చెక్కుచెదరని కట్టడం
- రైతులపాలిట వరప్రదాయిని
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే పర్యాటకులకు ఎంతో సౌకర్యం

**దేవరకద్ర,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు వరప్రదాయని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఈ నెలతో 69 వసంతంలోకి అడుగుపెడుతుంది. 1947నుంచి 1954 మధ్య కాలంలో ప్రాజెక్టు పనులు జరిగాయి. మద్యలో పనుల కొన్నేళ్ల పాటు ఆగినప్పటికి 1954 జులై 10న ప్రాజెక్టును ప్రారంభించారు. అప్పటి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి కేయం. ఖర్జు ముఖ్యఅతిథిగా హాజరై ప్రాజెక్టును ప్రారంభించి మొట్టమొదటిసారి ఆయకట్టుకు నీటిని వదిలారు.ఏ నదికి,ఉపనదికి ప్రాజెక్టును నిర్మంచలేదు. దీంతో ప్రాజెక్టు వర్షాధారం పైనే ఆధారపడింది. ముందుగా ప్రాజెక్టు సమీపంలో నమూన కోయిల్‌సాగర్ కట్టడానికి నిర్మించి చూశారు. ఈ తరువాత ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ఆ కట్టడం ఇప్పటికి పదిలంగా ఉంది. ప్రాజెక్టును ముందుగా 26.5 ఫీట్ల నీటి నిల్వ సామర్థ్యం ఉండేది. అయితే 1984లో ప్రాజెక్టును 32.5 ఫీట్లకు పెంచారు. అలాగే అప్పుడే ప్రాజెక్టుకు 13 షెట్టర్లను కూడా ఏర్పాటు చేశారు. అయితే గత 4 ఏళ్ళ క్రితం ప్రాజెక్టును లిఫ్టుగా మార్చారు. అప్పటినుండి జూరాల నుండి కోయిల్‌సాగర్‌లోకి కృష్ణా జలాలను తరలిస్తున్నారు.రెండు గుట్టలను కలుపుతూ నిర్మించిన ప్రాజెక్టు చూపరులను ఎంతగానో ఆకట్టుకొంటుంది. చల్లని గాలి,ప్రశాంత వాతావరణం కోయిల్‌సాగర్ సొంతం. ప్రాజెక్టుకు సంబందించిన పూర్తి వివరాలు అక్కడున్న శిలాఫలకం పై స్పష్ఠంగా ఉంది. చుట్టూ పర్వతాలు మధ్యలో ప్రాజెక్టు కనిపించే దృశ్యం హైలెట్‌గా ఉంటుంది. ప్రాజెక్టు కట్టడం బట్టి చూస్తే అప్పటి పనితీరుకు అద్దం పడుతుంది. ప్రాజెక్టును చూడటానికి ప్రతి ఏటా కొన్ని వేల మంది పర్యాటకులు వస్తుంటారు. అయితే కోయిల్‌సాగర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే ఎంతో సౌకర్యంగా ఉంటుందని పర్యాటకులు కోరుతున్నారు.



ప్రాజెక్టు పనులను చేస్తున్న కూలీలు(ఫైల్)



ప్రాజెక్టు ఆనకట్ట గోడను నిర్మిస్తున్న కూలీలు(ఫైల్)

**ఆయకట్టు పెంచడానికి ఎమ్మెల్యే ఆల కృషి..**

కోయిల్‌సాగర్ ఆయకట్టును పెంచడానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తనవంతు కృషి చేస్తున్నారు. పాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా దేవరకద్ర, ధన్వాడ,చిన్నచింతకుంట మండలాల్లోని దాదాపు 12 వేల ఎకరాలకు సాగు నీటిని మాత్రమే అందించగల్గుతుంది. ఇప్పుడు ప్రాజెక్టు లిఫ్టుగా మారిన కారణంగా కొన్ని వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నారు. దీనికి గాను కాలువపనులు కూడ ముమ్మరంగా జరుగుతున్నాయి. గత కొన్నేళ్ళుగా జూరాల నుండి కోయిల్‌సాగర్‌కు కృష్ణాజలాలను సరఫరా చేస్తున్నారు. దీంతో ఆయకట్టుకు ప్రస్తుతం పుష్కలంగా సాగునీరు అందుతుంది. కోయిల్ సాగర్‌ను పర్యాటక కేంద్రంగా మార్చడానికి ఇదివరకే మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు సంబందిత పర్యాటకశాఖ అధికారులతో కలసి వచ్చి ప్రాజెక్టును పరిశీలించారు. కొయిల్‌సాగర్‌ను పర్యాటక కేంద్రగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే ఆల తనవంతు కృషి చేస్తున్నారు. దీనికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పూర్తి సహకారం అందిస్తున్నారు. దీనికి గాను ఎమ్మెల్యే ఓ కార్యాచరణను సిద్దం చేశారు.

**పదిలంగా నిర్మంచేటప్పుడు తీసిన ఫోటోలు,పనిముట్లు పదిలం..**

అయితే పాజెక్టు పనులు ప్రారంభించినప్పటినుండి... అయిపోయేంతవరకు అతి చాకచక్యంగా అప్పట్లో దశల వారిగా బ్లాక్ అండ్ వైట్ ఫోటోగ్రఫీతో ఫోటోలు తీశారు. ఆ ఫోటోలు ఇప్పటికే ప్రాజెక్టు కార్యాలయంలో పదిలంగా ఉన్నాయి. అంతే కాకుండా ప్రాజెక్టును నిర్మించడానికి ఉపయోగించిన పనిముట్లు సైతం ఇప్పటికి ఉన్నాయి. ప్రాజెక్టు నుండి కొండాపూర్‌కు వెళ్ళే మార్గంలోఈ పనిముట్లు ఓవ్యవసాయపొలంవద్దఉన్నాయి.వాటిని బావితరాలవారు చూసేలా బధ్రపరిస్తే బాగుంటుందని పర్యాటకులు కోరుతున్నారు.



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నిర్మించడానికి ముందు కట్టి చూపిన నమూన కట్టడం



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న అప్పటి అధికారులు,నాయకులు,కూలీలు (ఫైల్)



ప్రాజెక్టు ఆనకట్ట గోడ సగం శాతం నిర్మించిన దృశ్యం(ఫైల్)



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తున్న అప్పటి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి కేయం ఖర్జు (ఫైల్)



# ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి

- హైవే జంక్షన్ల వద్ద బారికేడ్స్,స్పీడ్ బ్రేకర్స్ తప్పనిసరి
- పలు సూచనలు జారీ చేసిన ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు, రోడ్డు మరణాలు తగ్గించేందుకు మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ పలు సూచనలు చేశారు. ఈమేరకు జిల్లాలోని బాలానగర్ నుంచి అడ్డాకుల వరకు విస్తరించి ఉన్న నేషనల్ హైవే 44లో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించారు. ఈమేరకు అధికారులతో కలిసి సోమవారం పలు ప్రదేశాలను సందర్శించారు. బాలానగర్ క్రాస్ రోడ్డు, పెద్దయపల్లి, కేతిరెడ్డిపల్లి,రంగారెడ్డి గూడ,రాజాపూర్ క్రాస్ రోడ్డు,ముదిరెడ్డిపల్లి ,పోలెపల్లి, గొల్లపల్లి,భూరెడ్డిపల్లి,మల్లెబోయిన్‌పల్లి,తాటికొండ,గాజులపేట,జానంపేట, మూసాపేట,వేముల క్రాస్ రోడ్డు,కొవమిరెడ్డిపల్లి,కందూరు,కతవరం ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ఈమేరకు కొన్ని లోపాలను గుర్తించి ఎస్పీ పలు సూచనలు జారీచేశారు. హైవేలో ప్రతి జంక్షన్ల వద్ద బారికేడ్స్, స్పీడ్ బ్రేకర్స్, విలేజ్ హైవేకి రోడ్డు కలిసే చోట స్పీడ్ బ్రేకర్స్ తెల్ల చారల గీతలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు, ఇంజినీరింగ్ లోపాలను గుర్తించి సరిచేయాలని సూచించారు. వాహన వేగాన్ని నియంత్రించే ట్రాఫిక్ చర్యలు,మోటార్ వాహన చట్టం ఉల్లంఘన పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది పోలిస్తే వాహన ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ మహేశ్,జడ్చర్ల రూరల్‌సీఐ జములప్ప,భూత్పూర్ సీఐ రజితారెడ్డి, ఎస్సైలు, సంబంధిత అధికారులు ఉన్నారు.



ఎన్‌హెచ్-44పై సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ నరసింహ

## కంటి వెలుగు అద్భుత కార్యక్రమం: జోగుళాంబ జోన్ -7 డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్

**హబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు అద్భుత కార్యక్రమమని అధికారులు, సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కవాతు మైదానంలో పోలీస్ శాఖ తరఫున కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు ప్రత్యేకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సిబ్బంది అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ నరసింహ,డీఎంఅండ్‌హెచ్‌వో కృష్ణ,ఏఎస్పీరాములు, డీఎస్పీలు ఆది నారాయణ,వెంకటరమణారెడ్డి,లక్ష్మణ్,శ్రీనివాసులు, ఎస్పీ పీఆర్‌వో శ్రీనివాసులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఐజీ చౌహాన్

# పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఆయన తెలిపారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన బురాన్‌కు మంజూరైన రూ.60వేలు, ఫాతిమాబేగంకు మంజూరైన రూ.18వేలు, గుండూర్ గ్రామానికి చెందిన బాలమ్మకు మంజూరైన రూ.16వేలు, తర్నికల్ గ్రామానికి చెందిన బాలమల్లయ్యకు మంజూరైన రూ.2లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. అంతకు ముందు వెంకటాపూర్ గ్రామంలో కురమ సోదరులు నిర్వహించిన బీరప్ప పండుగ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# బీజేపీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న, ప్రవేశ పెట్టిన పథకాలను ఎప్పటికప్పుడు బీజేపీ కార్యకర్తలకు ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నీరటి రాఘవేందర్‌గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు మొగిలి దుర్గప్రసాద్‌లు పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటి అధ్యక్షులు బోడ నరసింహ అధ్యక్షతనలో హనుమాన్ నగర్ కాలనీలో బూత్ నెంబర్లు 96, 98, 102ల్లో శక్తి కేంద్రాల కర్నార్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పేద ప్రజల సంక్షేమ పథకాలను తీసుకొని వస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలియనివ్వకుండా నిర్వీర్యం చేస్తుందని, అందుకే కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని, రాష్ట్ర పార్టీ శక్తి కేంద్రాల కర్నార్ సమావేశాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి, విజయ్, శ్రీధర్, రాజు, అంజి, సాయి తదితరులు ఉన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న మొగిలి దుర్గప్రసాద్

## కరాటే పోటీల్లో పతకాలు సాధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన 4వ ఇన్విటేషన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు చక్కటి ప్రతిభ కనబరిచి కటాస్ విభాగంలో 2 బంగారు, 2 వెండి, 2 రజక పతకాలు సాధించినట్లు కోచ్ వాజీద్ అలీ తెలిపారు. శ్రావణి, యామిని బంగారు పతకాలు, అను, ప్రియాంక వెండి పతకాలు, సౌమ్య, పావని రజత పతకాలు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ సిద్ధిక్ హుస్సేన్, ఉపాధ్యాయులు ఖాజా సలీం, వెంకట్‌రెడ్డి, బాల్‌రాజు, కొండారెడ్డిలు అభినందించారు. కార్యక్రమంలో మాస్టర్ సయ్యద్ ఖలీల్ తదితరులు ఉన్నారు.



## కోడేర్ ఎస్ఐని సస్పెండ్ చేయాలి



ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ప్రజల సమస్యలపై పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాపై నాగర్‌కర్నూల్ జిల్లా కోడేర్ మండల ఎస్ఐ నరేందర్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించారని, వెంటనే ఎస్ఐని సస్పెండ్ చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీఓ రాజేష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్టేషన్‌కు రావద్దని అమర్యాదగా మాట్లాడుతూ స్టేషన్ నుంచి బయటకు పంపించారని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తులను స్టేషన్‌కు రావద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బాల్‌రెడ్డి, ఆంజనేయులు, శివరాములు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## వైద్య విద్యార్థి ప్రీతికి ఘన నివాళులు



**వెల్దండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మెడికో విద్యార్థిని ప్రతీ మృతి అత్యంత విషాదకరమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో వైద్య విద్యార్థిని ప్రీతి చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల వేధింపులకు గురై మెడికో విద్యార్థి ప్రీతి మృతి చెందడం ఎంతో బాధకరమని, ప్రీతి మృతి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఎగిౙక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రమేష్‌నాయక్, రమేష్‌గౌడ్, మల్లయ్య, భాస్కర్, చంద్రశేఖర్, జీవన్‌రెడ్డి, శ్రీపతి, గణేష్, రాహుల్, రమేష్‌నాయక్, పంతులనాయక్ తదితరులు ఉన్నారు.

## ఇరిగేషన్ ఏఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**వెల్దండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని పెద్దాపూర్ గ్రామ శివారులో ఈదుల చెరువు కబ్జాకు గురవుతుందని ప్రజా ప్రతినిధులు చేసిన ఫిర్యాదులపై స్పందించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు ఏఈ తిరుపతి ప్రత్యేకంగా హైదరాబాద్‌లోని నీటి పారుదల అధికారులతో పరిశీలించి పూర్తి నీటి నిల్వ సామర్థ్యాన్ని గుర్తించి హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. ఈదుల చెరువు పరిశీలనకు వెళ్లిన అధికారులపై ఎంపీటీసీ చక్రవర్తి ఆటంకం కలిగిస్తూ ఫోన్‌లో దురుసుగా మాట్లాడరని శనివారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విరాళాల అందజేత

**కొత్తకోట,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కొత్తకోట మండల పరిధిలోని కానాయి పల్లి గ్రామ సమీపంలో గల శ్రీదత్త కోటిలిగేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించనున్న కోటి లింగాల ప్రతిష్ట కొరకు వనపర్తి ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న టి.రాములు, అనురాధ దంపతులు తమ వంతు సహాయంగా రూ.27116 అందజేశారు.



ఆలయ నిర్వహకులకు విరాళం అందజేస్తున్న టి.రాములు అనురాధ

## పేదలకు ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో ఖాళీ జాగాలలో అర్హులైన పేదలు గుడిసెలు నిర్మించుకొని నివాస ముంటున్న వారందరికి జీఓ నెంబర్,58 ప్రకారం ఇంటి స్థల పట్టా సర్టిఫికేట్ లు ఇవ్వాలని, అమరచింత మండల కేంద్రంలో పట్టాలుండి గత 5నెలల నుంచి గుడిసెలేసుకొని నివాసం ఉంటున్న పేదలకు పట్టా సర్టిఫికేట్ ప్రకారం మోఖ చూపించి పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగింది. వనపర్తి జిల్లాలో గతంలో పేదలకు ఇంటి స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసి, పేదలకు పంపిణీ చేయకుండా నేటికి ఖాళీగా ఉన్న స్థలాలను ఆయా గ్రామాల అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరడం జరిగింది. పేదలు ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో గుడిసెలు వేసుకొని లేక పంకుటింట్లో నివాసం ఉంటున్న వారు జీఓ.58 కింద ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న 168మందికి కూడా పట్టా సర్టిఫికేట్ లు ఇవ్వాలని కోరుతూ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, ఆర్.మౌలాలి, ఎం.రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన కంటి వైద్య శిబిరం



కంటి వైద్యులను సన్మానించిన చిమనగుంటపల్లి గ్రామస్తులు

**వనపర్తి రూరల్,ఫిబ్రవరి27 ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని చిమనగుంటపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో సోమవారం కంటి వైద్య శిబిరం ముగినట్లు డా.రష్మిత తెలిపారు. ఫిబ్రవరి 7నుండి చిమనగుంటపల్లి గ్రామంలో ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఫిబ్రవరి 27 వరకు కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. 2379మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. 207మందికి అద్దాలు ఇచ్చామని తెలిపారు. ఆపరేషన్ కొరకు 140 మందిని రెఫర్ చేసినట్లు డా.రస్మిత తెలిపారు. సోమవారం గ్రామ సర్పంచ్ రామేశ్వరి, ఉపసర్పంచ్ అంజి, మండల కోఆప్షన్ మెంబర్ శంషుద్దీన్, కార్యదర్శి శంకర్ రెడ్డిల ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గోపాల్‌రెడ్డి,రాజు, ఏఎన్ఎం ఉషారాణి, అనిల్, సమీనా,రాజాకుసుల్తానా,కవిత,ఆశ వర్కర్లు సి.చంద్రకళ, శైలజ పాల్గొన్నారు.

## 13వ వార్డులో విద్యుత్ అవసరాలపై అంచనాలు తయారు: విద్యుత్ శాఖ ఏఈ తులసి



విద్యుత్ స్థంభాలను తరలిస్తున్న అధికారులు

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం కరెంటు ఏఈ తులసి ఆధ్వర్యంలో స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ పుట్టపాకుల మహేష్ ఆధ్వర్యంలో సోమవారం రాంనగర్ కాలనీలో కరెంటు స్థంభాలు, లూజ్ వైర్లు పైకి ఎత్తడం వంటి కరెంటు సమస్యల పనుల గురించి, వార్డులో తిరిగి అవసరమైన చోట స్థంభాలు,వైర్లు, విధిలైట్లనుఎస్టిమేషన్‌కు రాయించడంజరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ కిరణ్, వార్డు లైన్మెన్ సీతారాములు, కాంట్రాక్టర్ రాజేందర్‌రెడ్డి, కరెంటు కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రీతి చావుకి కారణమైన వ్యక్తిని ఉరి తీయాలి



వనపర్తి మెడికల్ కాలేజీ ముందు ధర్నా చేస్తున్న హిందూవాహిని నాయకులు

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వరంగల్ లో మెడికల్ విద్యార్థిని పై జరిగిన లైగింక వేదింపులకు గురై బాధని ఎవరికి చెప్పుకోలేక ఆత్మహత్య చేసుకున్న ప్రీతి అనే యువతికి న్యాయం జరగాలని హిందూ వాహిని ఆధ్వర్యంలో స్థానిక మెడికల్ కాలేజీ ముందు ధర్నా చేయడం జరిగింది. హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ అభిలాష్ హొదేకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినిలకు రక్షణ కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లవ్ జిహాద్ పేరిట ఎంతో మంది యువతులను ప్రేమించి వారి జీవితాల్ని మోసం చేస్తున్నారని అన్నారు. దాంతో తల్లిదండ్రులు బాధతో వాపోతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడ పిల్లల జోలికి వస్తె కనుగుడ్లు పీకేస్తె అన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా ఎంతో మంది యువతులు లవ్ జీహాద్‌కి,ఎన్ని రకాల అఘాయిత్యాలకు గురవుతున్నారు ఐనా సరే విద్యార్థినీల పట్ల గౌరవం,భద్రత కానీ కల్పించడం లేదని ఇందుకేనా మనం బంగారు తెలంగాణ తెచ్చుకుందని ప్రశ్నించారు. ఏదైతే ప్రీతి ఆత్మహత్యకి కారణం అయిన సైఫ్‌ని వెంటనే ఉరిశిక్ష వేయాలని లవ్ జిహాద్ పేరిట ఎంతోమంది యువతులను బలి చేస్తున్న దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ వాహినిజిలానశాఖ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అంతేకాకుండా మళ్లీ ఈతెలంగాణ రాష్ట్రంలో ఏఒక్క యువతిపై కానీ ఇలాంటి అఘాయిత్యం జరిగిన రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ నవీన్, పట్టణ అధ్యక్షులు రోహిత్, కో కన్వీనర్ లు నంద, శరత్, చరణ్, మూర్తి, అర్జున్,కార్తిక్,వినయ్,మూర్తితదితకహిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆప్తులకు అండగా ఐక్యత ఫౌండేషన్

**వెల్దండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఆప్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి. వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామానికి చెందిన శవ్వ మల్లేష్‌కు కాలుకు గాయం కావడంతో శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలను మాజీ సర్పంచ్ రామచంద్రయ్య అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు బుచ్చిరెడ్డి, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# ఘనంగా భీరప్ప పండుగ



బీరప్ప ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రామంలో బీరప్ప పండుగ ఉత్సవాలను కురమ సోదరులు ఘనంగా నిర్వహించారు. భీరప్ప పండుగ వేడుకకు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు వేర్వురుగా హజరై ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరు భక్తి శ్రద్ధలతో సంతోషంగా పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. సకాలంలో వర్షాలు కురిపించి పంటలు బాగా పండేలా ఆ బీరప్ప దేవుడిని వేడుకున్నారు.కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌గౌడ్, ఇస్తారి, బాలరాజు, శేఖర్, జంగయ్య గౌడ్, గోపాల్,కరుణ్, సంతోష్,వంశీ,సైదులు,రమేష్, ఖదీర్, పోతుగంటి సతీష్, కాయితీజైపాల్‌రెడ్డి, నంబి ఇస్తారి, నంబి ఐలెన్, శంకర్, సంతోష్, పవన్,పర్వతాలు,వెంకటయ్య, శంకర్, వడ్డె శంకర్ తదితరులు ఉన్నారు.



బీరప్ప ఉత్సవాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

# విద్యా రంగ సమస్యల పరిష్కారానికై కాటెపల్లి జనార్దన్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

● పీఆర్‌టీయు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** విద్యా రంగ సమస్యల పరిష్కారానికై ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అనుభవం కలిగిన కాటెపల్లి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని పీఆర్‌టీయు టీఎస్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు జిల్లాలోని ఆయా పాఠశాలల్లో ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. మార్చి 13న జరిగే మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనార్దన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమంతో పాటు 42రోజులు సకలజనుల సమ్మె కాలానికి వేతనాలు ఇప్పించిన ఘనత జనార్దన్ రెడ్డి కే దక్కిందని అలాగే మహిళా ఉపాధ్యాయులకు 90రోజుల చైల్డ్‌కేర్ మంజూరు చేయించడంతో పాటు 2020లో 30% పీఆర్సీని అందుకు సంబం దించిన బకాయిలను ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయించారని తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కారుణ్య నాయామకాలకు కృషి చేస్తామని కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగులైజ్ చేయించేందుకు కృషి చేస్తామని కేజీబీవీ లలో పనిచేసే సిబ్బంది టైమ్ స్కేల్ మంజూరు కు కృషి చేస్తామని అన్నారు. సోమవారం జడ్పీహెచ్ఎస్ చందాపూర్,పెద్దమందడి,కడుకుంట్ల, రాజపేట, బాలుర, బాలికల జూనియర్ కళాశాలలోతో పాటు బాలుర, బాలికల డిగ్రీ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తలకంటి మహిపాల్ రెడ్డి, రాయినిపల్లి శ్రీనివాసులు, రాష్ట్ర సహ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, నాయకులు లోకారెడ్డి,కురుమూర్తి, స్వామి, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్దన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న పీఆర్‌టీయు టీఎస్ నాయకులు

# మెడికో ప్రీతి ఆత్మహత్యపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి: ఏబీవీపీ నాయకుల డిమాండ్

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెడికల్ కళాశాలలు బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జగదీశ్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం వచ్చి 8 సంవత్సరాలు అవుతున్న ర్యాగింగ్ వేధింపులతో బలైన మెడికో విద్యార్థి ప్రీతి ఆత్యహత్య, ర్యాగింగ్ విష సంస్కృతి జరుగుతుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుంది. ఇదే విధంగా ఉంటే రాబోయే రోజుల్లో ప్రగతి భవన్ ముట్టడిస్తా హెచ్చరించారు. దీనికి నిరసగా జిల్లా వ్యాప్తంగా మెడికల్ కళాశాల విద్యా సంస్థల బంద్ చేశామని తెలిపారు. మెడికో ప్రీతి ఆత్యహ్యాత ఘటన పై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దారావత్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. మెడికో ప్రీతి ఆత్మహత్యకు కారకుడైన సైఫ్, కళాశాల అధికారులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. రాష్ట్రంలో తరుచు వెలుగు చూస్తున్న ర్యాగింగ్ విష సంస్కృతిని నిషేదించేలా ప్రభుత్వం ప్రత్యేక కమిటీ నియమించాలని అన్నారు. డా.ప్రీతి ఆత్యహత్యాయత్నం అనంతరం వైద్య విద్య కళాశాలలో ర్యాగింగ్ సాధారణం అని ప్రకటించిన అధికారులను సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యనరక్రమంలో నగర కార్యదర్శి బాలకృష్ణ, చింటూ, సాయి, శివ, భవిత, ప్రణిత, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై ఆందోళన చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

# రైతులు వరి పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**వెల్దండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల యందు ప్రస్తుతం వరి పంటలు నాటి 45 రోజుల నుంచి 50 రోజుల దశలో ఉందని మండల ఏఓ మంజుల తెలిపారు.వెల్దండ మండల కేంద్రంలోని తోడేటి లింగారెడ్డి, రామచంద్రారెడ్డిలు నాటిన వరి పంటలను ఏఈఓలు సురేష్‌గౌడ్, గణేష్‌లతో కలిసి ఏఓ మంజుల పరిశీలించారు. వరి పంటల్లో మురుగు నీరు చేరడం వల్ల సల్ఫర్ పేరుకుపోయి టుంగ్రో వైరస్ మొక్కలు బిగిసిపట్టుకుపోయాయి. దీని నివారణకై మురుగునీరును తొలగించి ఆరబెట్టి కార్బన్డిజం మ్యాంగో జిప్ రెండు గ్రాములు ఒక లీటర్, ఆగ్రోమిన్ మాక్స్ 10 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.రైతులు తెగుళ్లను గమనించి వ్యవసాయాధికారులు సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు జంగిలి ఆనంద్ తదితరులు ఉన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# వీర పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో చంద్రశేఖర్ ఆజాద్ 92వ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ పండిత్, రామ్ ప్రసాద్, బిస్మిల్ ఠాకూర్, రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్, ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్ల, సహచరుడిగా భయమెరుగని ఉద్యమకారుల్లో ఒకడు చంద్రశేఖర్ ఆజాద్ షహీద్, భగత్ సింగ్ కు ముఖ్య అనుచరుడని అన్నారు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ నిర్మాతగా భారతమాత మొదటి సిందూరమై భారత చరిత్రకు ఎర్రసిరాగా మిగిలి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. చావుకు భయపడని వ్యక్తి శక్తి చంద్ర నిప్పుల గండ్ర గొడ్డలిలా మెరిశాడు, ఉద్యమాల ఒగ్గుపాలు పోశారని అన్నారు. ఉరుములు, మెరుపులు ఉదయించే సూర్యుని వెలుగు వెలిగారు. నౌ జవాన్ కి కిరణమై, కీర్తి కిసాన్ లకు గలమైన హిందుస్థానికి హిమగిరి శిఖరం పై సింగిడి అయి శత్రువు చేత కాక తనను తాను ఆత్మహత్య చేసుకున్నా అమర వీరుడుగా భారత ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా చంద్రశేఖర్ ఆజాద్ నిలిచారని అన్నారు.నా చావు నా చేతిల్లోనే ఉంది శత్రువుల చేతిలో చావను అంటూ చిన్ననాడు చేసిన శపథం నిజం చేస్తూ పిస్తోలు తనకుతాను గురి పెట్టి కాల్చుకున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి, కవిశ్రేష్ఠుడు వ్యాఖ్యాత డా.నాయకంటి నరసింహ శర్మ, కళాకారుడు నందిమల్ల డప్పు నాగరాజు, ఐక్య వాల్మీకి పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, సీఐటీయు కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజనగరం రాజేష్, ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు వెంకటయ్య, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్న రాములు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి, సత్యం చారి, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శనం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న టీజేఏసీ నాయకులు

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ

**వీపనగండ్ల,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సంగినేనిపల్లి గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో సోమవారం 200 మందికి కంటి పరీక్షలు చేయగా 41మందికి కళ్లద్దాలు అందించడం జరిగిం దని వీపనగండ్ల మండల వైద్యాధికారి వంశీకృష్ణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని సంగినేనిపల్లి గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## కొనసాగుతున్న అంబరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**వెల్దండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా విరజిల్లుతున్న గుండాల అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శివరాత్రి నుంచి కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. నిత్యం భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలతో పాటు గుండంలో స్నానలు ఆచరించి శివ పార్వతులను దర్శించు కుంటున్నారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని స్వామి వారిలో సేవలో సేద తీరుతు న్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 4వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ ఈఓ ప్రసాద్ తెలిపారు.



గుండంలో స్నానలు ఆచరిస్తున్న భక్తులు

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఆర్థిక పరిస్థితులు బాగాలేక మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేకపోయిన వారికి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుంచి రూ.3.50లక్షలను మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అందించారు. తాడూర్ మండలంపొల్మూర్ గ్రామానికిచెందిన నాగమ్మకు మంజూరైన రూ.2.50లక్షలు, బిజనపల్లి మండల కేంద్రానికి చెందిన కె.శ్రవణ్ కుమార్‌కురూ.1లక్ష చొప్పున సీఎంసహాయనిధి చెక్కులను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో సోమవారం బాధితులకు అందించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్‌ల పంపిణీ



పుస్తకాలను అందజేస్తున్న సురేష్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చాల గ్రామానికి చెందిన అమ్రబాద్ సురేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఉచితంగా 10వ తరగతి పరీక్షలకు ఉపయోగపడే ఆల్ ఇన్ వన్‌లను పుస్తకాలను 73 మందికి అందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు రూ.10వేల నగదు ప్రోత్సాహకం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గాయకుడు శేఖర్ చౌహన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, మార్చాల గ్రామ యువకుల లింగమయ్యగౌడ్, మోటపురం రాములు, రమేష్, మల్లేష్, ఫక్రు, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నిజామొద్దిన్ కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నిజామొద్దిన్ తల్లి గత రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సోమవారం నిజామొద్దిన్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు.నిజామొద్దిన్ కుటుంబానికి భరోసా కల్పించి ధైర్యంగా ఉండాలనిసూచించారు.పరామర్శించిన వారిలో గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్‌గౌడ్, రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీరాములు,దస్తగిర్,ఖాజామైనుద్దిన్,ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు ఆదిరాల యాదయ్య, శ్రీపతి రాజు,ఆవ గణేష్, గోపాల్‌రెడ్డి, నజీరోద్దిన్, హరీష్, అలీ, హసన్, మహబూబ్‌అలీ, ఖాదర్ తదితరులు ఉన్నారు.

## మెడికో విద్యార్థి ఆత్మహత్య కాదు హత్యే



:బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మెడికల్ విద్యార్థిని ప్రీతి ది ఆత్మహత్య కాదు ముమ్మాటికీ హత్యే అని సోమవారం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్ ఆరోపించారు. సీనియర్ వైద్య విద్యార్థి వేధిం పులలో బాగంగా హత్యకు గురైన ప్రీతి కే షీటును కూడా చూపించని వైద్యులు రాష్ట్ర ప్రభుత్వం మెప్పుకోసం ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొ న్నారు. వేదింపులకు పాల్పడిన దోషిని కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేయడం దుర్మార్గమని అన్నారు. పోలీస్ యంత్రాంగం వైద్య అధికారులు కక్షగట్టినట్లు ప్రీతి కుటుంబం పై వేదింపులకు గురి చేయడం రాక్షస పాలనకు నిదర్శనమని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంతటి ఉద్రిక్త పరిస్థితిలో కూడా నోరు మెదకపోవడం చూస్తుంటే నింది తులను కాపాడేందుకోసం చేస్తున్న ప్రయత్నంగా అభివర్ణించారు. ప్రభుత్వానికి దళిత, గిరిజన, వెనుకబడిన కులాల వారిపై ఎటువంటి ప్రేమ ఉందో తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దోషులైనటువంటి సైఫ్ ను కాపాడేందుకు కోసం చేస్తున్న ప్రయత్నాలు ప్రజలు పరిశీలిస్తున్నారని తెలిపారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్, ప్రదానమంత్రి పీఠం పై కూర్చుంటే దేశమంతా ఇలాంటి సంఘటనలే పునరావృతం అవుతాయని అన్నారు.ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రీతికి న్యాయం జరిగే వరకు బీజేపీ వల్ల కుటుంబాన్ని అండగాఉంటుందని తెలిపారు.ఇలాంటిసంఘటనలు జరగకుండా నిందితున్ని కఠినంగా శిక్షించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

## ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో గిరిజన బిడ్డ డా.ప్రీతి నాయక్ న్యాయం జరగాలని వనపరినత జిల్లాల్లో బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడం జరిగింది. బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ మాట్లాడుతూ వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ కెఎమ్‌సీ లో జూనియర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థి ర్యాగింగ్ పాల్పడి, చిత్రహింసలకు గురిచేయడంతో చికిత్స పొందుతూ ఇవాళ మృతి చెందడం జరిగిందని దీనికి కారకులైన నిందితుని వెంటనే కఠినంగా శిక్షించాలని, నిర్లక్ష్యంగా వహించిన ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సైఫ్ ను వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉరితీయాలని ప్రియాంక రెడ్డికి జరిగినటువంటి న్యాయం గెలిచిన బిడ్డలకు కూడా ఇలాంటి న్యాయమే జరగాలని రాష్ట్రంలో రోజు రోజుకు ర్యాగింగ్ భూతం పెరిగిపోతుందని అన్నారు. దీనికి అరికట్టాలని రాజ్ కుమార్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఇంచార్జీ సునీల్ నాయక్, బంజారా గిరిజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు గిరిజన విద్యార్థి సంఘం జిల్లా రవీందర్ నాయక్, సేవా సంఘం జిల్లా అధ్యక్షులు జాత్రు నాయక్ పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బంజారా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు

# ప్రజావాణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ పెట్టుకున్న అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శరనమ,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగార్,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,డిఆర్‌డిఓ కృష్ణన్‌లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచుకోకుండా సత్వరమే పరిష్కరించాలని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 331 దరఖాస్తుల స్వీకరించడం జరిగింది.అంతకుముందు జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.... ప్రతి జిల్లా అధికారి తన శాఖపై పూర్తి పట్టు సాధించి తమ సిబ్బందితో ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా పని చేయాలని అన్నారు.గత 15 రోజులుగా చేపట్టిన చర్యలు ఫలితంగా పనులలో పురోగతి కనిపిస్తుందని ఇదేవిధంగా అధికారులందరూ టీం వర్క్‌గా పని చేసి పనులలో పురోగతి సాధించి జిల్లాను టాప్ 5 స్థాయిలో ఉంచాలన్నారు.మార్చ్ మాసాంతం వరకు 60 కోట్ల రూపాయల అంచనాల



వ్యయంతో కూడిన రోడ్ల నిర్మాణపు పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా యంత్రాంగం తరపున అధికారులకు అవసరమైన పూర్తి సహాయ సహకారం ఉంటుందని ఆయన అన్నారు.గ్రామస్థాయిలో ప్రజలకు ప్రతి రోజు మంచి సేవలు అందించాలని అన్నారు.పాఠశాలలో మంచి విద్య,అంగన్‌వాడీ కేంద్రాల లో గర్భిణీలు,బాలింతలకు పౌష్టిక ఆహారం,రేషన్ దుకాణాల ద్వారా ఎప్పటిక ప్పుడు సరుకులు అందించడంతో పాటు పారిశుధ్యం,తాగునీటి సరఫరా అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు.ప్రజలు ప్రజాప్రతినిధులు మీడియా ప్రతినిధులతో మంచి సంబంధాలు ఏర్పరుచుకోవాలని అధికారులకు సూచించా రు.ఎప్పుడు కూడా అధికారులకు తలదించుకునే పరిస్థితి రాకూడదని ప్రజలలో నమ్మకం కలిగించే విధంగా పని చేసి జిల్లాను రాష్ట్రంలోనే టాప్ 5గా నిలపాల న్నారు.30=35 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి రిటైర్మెంట్ అయిన తర్వాత చేసిన మంచి పనులను గుర్తుచేసుకొని సంతృప్తి కలిగేలా ఉండాలని అన్నారు.ఈ అవకాశం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఉంటుందని అన్నారు.ప్రతి రోజు అటెండెన్స్ యాప్‌ను రివ్యూ చేసుకునే బదులు ఇక నుండి అభివృద్ధి పనులపై సమీక్షలు నిర్వహించే స్థాయికి రావాలన్నారు.పని దినాలలో సమయపాలన పాటిస్తూ బాగా పని చేసి,ప్రభుత్వ సెలవు దినాలను సొంత పనులకు వినియోగించుకోవాలని సూచించారు.

అధికారులందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ ప్రతి రోజు వాకింగ్ చేయాలని సూచించారు. త్వరలో కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు యోగ తరగతులను నిర్వహిం చున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## సోలార్ లైట్ల ఏర్పాటుకు ఎంపికి వినతి

**.రెగొండి సర్పంచ్ హైదర్**



ఎంపికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్

**పెద్దేముల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం రెగొండి గ్రామం నుంచి రుక్మాపూర్ రైల్వేస్టేషన్ వరకు సోలార్‌లైట్లు మంజూరు చేయాలని సర్పంచ్ హైదర్ విన్నవించారు. ఈ మేరకు సోమవారం చెవెళ్ళ పార్లమెంటు సభ్యులు రంజిత్‌రెడ్డికి సర్పంచ్ హైదర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ హైదర్ మాట్లాడుతూ రెగొండి గ్రామం నుంచి రుక్మాపూర్ రైల్వేస్టేషన్ వరకు దాదాపు 2 కిలోమీటర్ల దూరము ఉన్నందున రాత్రి వేళలో స్టేషన్ నుంచి గ్రామానికి రావడానికి ఇబ్బందిగా ఉందని అన్నారు. అంతేగాకుంగా రెగొండి చుట్టుపక్కల 10 గ్రామాల ప్రజలు నిత్యం రుక్మాపూర్ రైల్వే స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజల, ప్రయాణికుల ఇబ్బందులు తొలగించేందుకు సోలార్ లైట్ల మంజూరుకు కృషి చేయాలని యంపికి సర్పంచ్ హైదర్ విన్నవించారు.

## విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్‌ఫేర్



విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న తల్లిదండ్రులు.

**తాండూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
విద్యార్థులలో దాగిఉన్న కళానైపుణ్యాన్ని వెలికితీసేందుకు పాఠశాలలో ఇంలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ తెలిపారు. పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఎడ్యూకేషనల్ సైన్స్ ఫేర్‌ను ఆదివారం అట్టహాసంగా ప్రారంభించారు. సోమవారం రెండో రోజు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎడ్యూకేషనల్ ఫేర్‌ను విద్యార్థులు అదుర్స్ అనిపించారు. విద్యార్థులు వారి వారి మేధస్సుతో సుమారు 270 వరకు వివిద ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల చేసిన ప్రదర్శనలను తిలకించేందకు పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్‌లు మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రతి యేడాది పాఠశాలలో ఇంలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులు కూడ విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు.

## ఎమ్మెల్యే సాబ్ సే హాత్ మిలాయా...!

**బషీరాబాద్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**
ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి వర్గానికి చెందిన మరో ముఖ్య వ్యక్తి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తో చేతులు కలిపారు. బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన ఓ విందుకు ఎమ్మెల్యే తండ్రి విట్టల్ రెడ్డి హాజరయ్యారు.ఈ విందులో విట్టల్ రెడ్డి తో పాటు ముఖ్య నాయకుడు మరి కొంతమంది కలిసి విందులో పాల్గొన్నారు.ఈ విషయాన్ని ఆయన సోదరుడు శనివారం నాడు వార్త విలేకరితో తెలిపారు.గ్రామ అభివృద్ధి పనుల కోసమే ఎమ్మెల్యేతో చేతులు కలిపినట్లు పేర్కొన్నారు.

## మహిళపై దాడి

**బషీరాబాద్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**
శనివారం రాత్రి ఓ మహిళా పై దాడి చేసిన సంఘటన బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్మాయి గ్రామం కొత్త కాలనీలో చోటుచేసుకుంది.ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.మురికి నీరు ఇంటి ముందుకు వస్తుందని,ఇరు ఇళ్లలోని వ్యక్తులు దాడులకు పాల్పడ్డారు.ఈ గొడవలో ఓ వ్యక్తి మహిళపై చేయి చేసుకోవటంతో బాధిత మహిళ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుప్పుడు శామప్ప పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పోచారం మున్సిపల్‌లో కంటి వెలుగు



పోచారం మున్సిపల్ నారాపల్లి 14 వ వార్డులో కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ప్రారంభోత్సవం చేసిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని కంటి వెలుగు కార్యక్రమంలో గత 27 రోజులుగా 3548 మంది కంటి పరీక్షలు నిర్వహించినట్లు చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారాపల్లిలోని 14 వ వార్డులో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ సుర్వీ రవీందర్ గౌడ్‌తో కలిసి చైర్మన్ బి. కొండల్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. వీరిలో 924 మందికి రిడింగ్ గ్లాసెస్ అందజేసినట్లు తెలిపారు. మిగతా 1022 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ త్వరలో ఇంటింటికి తిరిగి వైద్య సిబ్బంది పంపిణీ చేస్తారని అన్నారు. కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు.కార్యక్రమంలో కమిషనర్ ఎ. సురేష్, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ రవీందర్ గౌడ్, నాయకులు బి. జగన్‌మోహన్ రెడ్డి, బాస్కర్,కార్తీక్, శంకర్ నాయక్, పంగ అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి : కౌన్సిలర్ దేవ

**మేడ్చల్, ఫిబ్రవరి 27. ప్రభాతవార్త :**
విద్యార్థులకు ఇబ్బంది కాకుండ పాఠశాల యాజమాన్యం చర్యలు చేపట్టాలని మేడ్చల్ మున్సిపాలిటిలోని అత్వెల్లిలో గల సెంట్ క్లారెట్ పాఠశాల యాజమాన్యానికి మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ దేవ వినతి పత్రం అందజేశాడు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విదంగా పాఠశాల గేట్‌ను తెరువాలని, అదే విదంగా లోటస్ ఎన్‌క్లేవ్ ముందు నుండి పాఠశాల వరకు సబ్ రోడ్డును ఏర్పాటు చేయాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ మాథ్యు, ఫాదర్ అంథ్యు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్ దేవ

## పారిశుధ్య సిబ్బంది జీతాలు వాడుకున్న ఘనత కెసిఆర్‌కే దక్కింది: ఎంపిపి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
పారిశుధ్య కార్మికుల జీతాలు వాడుకున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు మంజూరు కాకపోవడంతో విధులను బహిష్కరించి సోమవారం ధర్నాకు దిగారు. కార్మికులకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసిస్తూ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వై. కావేరిలు కార్మికులు చేపట్టిన ధర్నాకు మద్దతు తెలిపారు. పంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు పస్తులు ఉంటున్నారని అన్నారు. కార్మికులకు జీతాలు మంజూరు అయ్యేంత వరకు మద్దతుగా ఉంటామని ఎంపీపీ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్మికశాఖ మంత్రి అయ్యి ఉండి కార్మికులకు జీతాలు మంజూరు కాక ధర్నా చేస్తుంటే ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు సర్పంచ్ వై. కావేరి, వార్డు సభ్యుడు మల్లేశ్, బీజేపీ నాయకుడు వై. మశ్చేందర్ రెడ్డి పాల్గొన్నారు.



.అవుశాపూర్‌లో పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు మంజూరు కాకపోవడంతో విధులను బహిష్కరించి ధర్నాచేపట్టగా మద్దతు తెలిపిన ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

## తపాలా శాఖలో దోపిడీకి యత్నం

- క్యాష్ కౌంట్ మిషన్ డ్యామేజ్
- మండల కేంద్రంలో నిఘా నేత్రాల కరువు
- గతంలో ఎస్‌బిఐ,టిజిబి బ్యాంకుల్లో సైతం ఇలాంటి ఘటనలు
- నేటికి దృష్టి సారించని అధికారులు



**బషీరాబాద్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రధాన కూడాలి వద్ద ఉన్న తపాలా శాఖలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దోపిడికి పాల్పడ్డారు.సోమవారం ఉదయం విధులకు వచ్చిన సిబ్బంది గమనించి బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి పోస్ట్ ఆఫీసు చుట్టూ పరిశీలించారు.దుండగుడు పోస్టఫీసు పక్కన ఉన్న గోడదూకి వెలుపలికి చొరబడి ఉంటాడని పోస్టఫీసు సిబ్బంది అనుమానం వ్యక్తం చేశారు.దుండగుడు క్యాష్ కౌంట్ మిషన్,ప్రింటర్ దోపిడికి ప్రయత్నించి వాటిని తీసుకెళ్లే క్రమంలో క్యాష్ కౌంట్ మిషన్ చెజారి పడిపోయిందా లేక ధ్వంసం చేశాడ అనే అనుమానం వ్యక్తం చేశారు.కాగా పోస్ట్ ఆఫీస్ నుండి డబ్బులు కానీ ఏ ఇతర వస్తువులు కానీ అపహరణకు గురి కాలేదన్నారు.ఎస్పియం ప రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. దీనిపై విచారణ జరిపి దుండగులను త్వరలో పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## ఇంటింటికి బిజెపి..ప్రజా గోస-బిజెపి భరోసా

**..మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఇంటా బిజెపి కార్యక్రమం కోసం ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమాన్ని చేపట్టినట్లు మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని వివిధ బూత్‌ల బిజెపి కార్నర్ మీటింగ్ సందర్భంగ ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరాలను తెలియజేస్తూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ దోరణి తీరును ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావటం ఖాయమని, ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వంతో విసిగిపోయారని అన్నారు. గ్రామాల్లో బిజెపి పట్ల ఆదరణ పెరిగిందని, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటా పర్యటించి కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్రమోదీ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమంను, విధానాలను ప్రజలకు వివరించాలని పి.విక్రమ్‌రెడ్డి సూచించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ బిజెపిని మరింత బలోపేతం చేయటానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, మాజీ వైస్‌ఎంపిపి వంగరి హృదయ్‌కుమార్, జిల్లా నాయకులు ఎం.అశోక్, మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు మల్యాల మహేశ్, మండల ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మణ్, బి.శివ, సీనియర్ నాయకులు వివేకానంద, జి.శరత్ కుమార్, కె.బాలకృష్ణ, గ్రామ బిజెపి నాయకులు, బూత్‌ల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



అలియాబాద్‌లో జరిగిన బిజెపి కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు

..శామీర్‌పేటలో..మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలో ప్రజాగోస-బిజెపి భరోసా, బిజెపి కార్నర్ మీటింగ్‌ను బిజెపి నాయకులు నిర్వహించారు. దీనికి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు జగన్‌గౌడ్ విచ్చేసి బిజెపిని మరింత బలోపేతం చేయాలన్నారు. దీనిలో మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, జిల్లా నాయకులు ఎం. అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు బోయిని శివ, శక్తి కేంద్రాల ఇన్‌చార్జి బోయిని శివ, మండల బిజెపి ఉపాధ్యక్షులు డి.పవన్‌గౌడ్, సీనియర్ నాయకులు కొరివి కృష్ణ, కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి బోయిని రాజు, మండల కార్యదర్శి యాస్కి సాయిగౌడ్, పలువురు నాయకులు, బిజెపి బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 6న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్,**
**ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) :**
వచ్చే నెల 6న రంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించబోతున్నామని జడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనున్నట్లు జడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి




శామీర్‌పేటలో స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగ నివాళులు అర్పించిన కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**
స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ పలువురు నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. సోమవారం శామీర్‌పేటలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్‌ఖాన్‌తో పాటు మండల నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఎండి నిసార్ అహ్మద్‌ఖాన్, జిల్లా కార్యదర్శి పి. నర్సింహ్మారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.శశికాంత్‌యాదవ్, నాయకులు లక్ష్మయ్య, యాదగిరి, వసీం అక్రం, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి మృతికి కారకులైన నిందితులను శిక్షించాలి

**బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు అరుణ్ యాదవ్**

**మేడ్చల్, ఫిబ్రవరి 27. ప్రభాతవార్త :**
ప్రీతిని వేదించి ఆమె మృతికి కారకు లైన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటి అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ డిమాండ్ చేశాడు. మేడ్చ ల్‌లో ఆయన మాట్లాడుతూ గిరిజన కుటుంబానికి చెందిన కేఎంసి పీజీ విద్యార్థిని ప్రీతి ర్యాగింగ్ వేదింపులకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి తనువు చాలించడం బాధాకర మణి ఆవేదన వ్యక్తం చేశారు. సైఫ్ వేదింపులు తాళలేకనే తనువు చాలించ డం విషాదకరమైన సంఘటనని ఆయన పేర్కొన్నాడు. సైఫ్ వేదింపులపై కళాశాల ఫిర్యాదు చేసిన పట్టించుకోని కేఎంసీ ప్రిన్సిపాల్, హెచ్ఓడీతో పాటు విద్యా సంస్థల్లో ర్యాంగింగ్‌ను నియంత్రించలేని రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులే ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశాడు. ప్రీతి కుటుంబాన్ని అన్ని విదాల ఆదుకోవాలని ఆయన కోరాడు.

## ఆలయ కమిటి చైర్మన్ రవీందర్‌గౌడ్ పార్టీ నుండి సస్పెండ్

**బిఆర్ఎస్ గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సంజీవగౌడ్**

**మేడ్చల్, ఫిబ్రవరి 27. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన, శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ కమిటి చైర్మన్ రవీందర్‌గౌడ్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మున్సిపల్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవగౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ నరేందర్‌లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున రవీందర్‌గౌడ్ పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ, పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో ఆలయ నూతన కమిటిని ఏర్పాటు చేస్తామన్నారు,

## ఎస్‌సిఈఆర్‌టి రాష్ట్ర స్థాయి సెమినార్‌కు మేడ్చల్ ఉపాధ్యాయురాలు కవిత ఎంపిక

**మేడ్చల్, ఫిబ్రవరి 27. ప్రభాతవార్త :**
ఎస్‌సిఈఆర్‌టి రాష్ట్ర స్థాయి సెమినార్‌కు మేడ్చల్ ఉపాధ్యాయురాలు ఎంపికయ్యారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో ప్రమోటింగ్ ది కల్చర్ ఆఫ్ సైన్స్ టు మేక్ కంట్రీ సెల్ఫ్ రిలియంట్ అనే అంశంపై చేపట్టనున్న రాష్ట్ర స్థాయి సెమినార్‌కు సెమినార్ పేపర్లను మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కవిత సమర్పించారు. దీంతో ఆమె రాష్ట్ర స్థాయి సెమినార్‌కు ఎంపికయ్యారు.

## కలెక్టర్ చేతుల మీదుగా దత్తత ధృవ పత్రాల పంపిణీ



దత్తత ధృవ పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని చిన్న పిల్లలు ఆలనా పాలన కేంద్రం శిశు గృహ ద్వారా వివిధ జిల్లాల నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి పిల్లలు దత్తత ఇవ్వడంతో పాటు దత్తత ధ్రువపత్రాలు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఇద్దరు మగ పిల్లలు, ఒక పాపను వెస్ట్ బెంగాల్, కేరళ రాష్ట్రాలకు చెందిన దంపతులకు కలెక్టర్ చేతుల మీదుగా దత్తత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని తల్లిదండ్రులు కేరింగ్స్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దత్తత తీసుకున్న పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని, జిల్లాలో దత్తత కోసం ఇతర వివరాలకు జిల్లా కేంద్రంలోని శిశు గృహ కేంద్రాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని లలితకుమారి, బాల రక్ష భవన్ సమన్వయకర్త శ్రీలక్ష్మి, శిశు గృహ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో 7 పాఠశాలల అభివృద్ధి పనులు



జడ్పీహెచ్ఎస్‌లో పాఠశాల పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సర్కారు నిధులు కేటాయిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఆమె పరిశీలించారు. మంచినీటి సమస్య పరిష్కరించాలని టీచర్లు కోరడంతో ఆమె స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని 7 సర్కారీ పాఠశాలల్లో మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా శిథిలావస్థలో ఉన్న పాత భవనాలను తొలగించి నూతన భవనాలను నిర్మిస్తున్నారని, కిచెన్‌షెడ్డు, మూత్రశాలల పనులు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు. మున్సిపల్ ఏఈ నరేశ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్, ప్రధానోపాధ్యాయురాలు అనిత, మాజీ వార్డుసభ్యులు రహిముద్దిన్, కాంట్రాక్టర్ కందకట్ల మాధవరెడ్డిలు ఉన్నారు.

## కొర్రెములలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



కొర్రెముల గ్రామానికి చెందిన కలమ్మ కుటుంబ సభ్యుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
కొర్రెముల గ్రామానికి చెందిన కుర్రీ కలమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 37 వేల 500 రూపాయల చెక్కును సోమవారం గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యుడికి అందజేసినట్లు తెలిపారు. బాధితురాలు కలమ్మ గత కొన్ని రోజుల పాటు అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి వైద్యసేవలు పొందగా ఆస్పత్రికి అయిన ఖర్చు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా 37 వేల 500 రూపాయలు మంజూరు చేయించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. చెక్కు పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్ గౌడ్‌తో పాటు ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ బోడ్డు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లో ఎల్లమ్మకాలనీకి చెందిన సోమచారికి సీఎం ఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.23,500ల చెక్కును ఆమె అందజేశారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న పేదలకు సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చౌదరిగూడ వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, బిఆర్ఎస్‌పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మంగలు పాల్గొన్నారు.



సీఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి